02-09-2020 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - మీరు ఆత్మిక మార్గదర్శకులు. మీరు అందరికి శాంతిధామానికి , అమరపురానికి దారి తెలపాలి "



ప్రశ్న :- పిల్లలైన మీకు ఏ నషా ఉంది? దాని ఆధారముతో, ఏ మాటలు నిశ్చయంగా చెప్తారు ?

జవాబు :- పిల్లలైన మీకు - " మేము తండ్రిని స్మృతి చేసి జన్మ-జన్మాంతరాలకు పవిత్రంగా అవుతాము" అనే నషా ఉంది. ఎన్ని విఘ్నాలు వచ్చినా స్వర్గ స్థాపన తప్పకుండా జరుగుతుందని మీరు నిశ్చయంగా చెప్తారు. నూతన ప్రపంచ స్థాపన, పాత ప్రపంచము వినాశనమయ్యే తీరాలి. ఇది తయారు చేయబడిన డ్రామా. ఇందులో సంశయము కలిగే మాటే లేదు.



ధారణ కొరకు ముఖ్య సారము:

1. వ్యాపారాదులు చేసుకుంటూ, భవిష్యత్తులో ఉన్నత పదవి పొందేందుకు, స్మృతిలో ఉండే పురుషార్థము పూర్తిగా చేయాలి. ఈ డ్రామా సెకెండు, సెకెండు మారుతూనే ఉంటుంది. అందువలన ఏ దృశ్యము చూచినా హార్ట్ ఫెయిల్ అవ్వరాదు.
2. ఈ ఆత్మిక చదువు మీరు చదువుకొని ఇతరులను చదివించాలి. అందరికీ కళ్యాణము చేయాలి. అందరికీ పవిత్రంగా అయ్యే సలహాను ఎలా ఇవ్వాలి, అందరికీ ఇంటి దారిని ఎలా చూపాలి అని మీలో ఉత్సాహముండాలి.

వరదానము :- " డబల్ సేవ ద్వారా అలౌకిక శక్తిని సాక్షాత్కారము చేయించే విశ్వ సేవాధారి భవ "



ఎలాగైతే తండ్రి స్వరూపమే విశ్వ సేవకునిదో, అలా మీరు కూడా తండ్రి సమానం విశ్వ సేవాధారులే. శరీరము ద్వారా స్థూల సేవ చేస్తూ మనసా ద్వారా విశ్వాన్ని పరివర్తన చేసే సేవలో తత్పరులై ఉండండి. ఒకే సమయంలో శరీరము మరియు మనసు రెండిటి ద్వారా సేవ జరగాలి. ఎవరైతే మనసా మరియు కర్మణా రెండిటితో ఒకేసారి జత జతలో సేవ చేస్తారో, వారి ద్వారా ఇతరులకు(వారిని చూసేవారికి) ఇదేదో అలౌకిక శక్తి అని అనుభవం లేక సాక్షాత్కారమవుతుంది. అందువలన ఈ అభ్యాసాన్ని నిరంతరం మరియు సహజంగా (న్యాచురల్‌గా) చేసుకోండి. మనసా సేవ కొరకు విశేషంగా ఏకాగ్రంగా ఉండే అభ్యాసాన్ని పెంచండి.

స్లోగన్ :-" సర్వుల పట్ల గుణగ్రాహకులుగా అవ్వండి, కాని బ్రహ్మాబాబాను అనుసరించండి. "

-: ఓంశాంతి :-